
HE

బేసిక్

# సురక్షితమైన డ్రైవింగ్

డ్రైవింగ్ ప్రాథమిక అంశాల నిర్దేశక గ్రంథం. రహదారి నిబంధనలు



# సురక్షితమైన డ్రైవింగ్

డ్రైవింగ్ ప్రాథమిక అంశాల నిర్దేశక గ్రంథం. రహదారి నిబంధనలు

భారత దేశం అత్యంత వేగంగా సాధిస్తున్న అభివృద్ధితో పాటు, రకరకాల సమస్యలు కూడా ఎదురవుతున్నాయి మన రహదారులపై నానాటికి పెరుగుతున్న వాహనాలకు వజురం నియ్వాస్తునేజగలక ంల్టాషిన ణావ్ర్తిఁలతా ఖా ్నీఅ విటంవ ర ాగాతగావి ,ర ాచంవిసోర్యదువ ,ంట ్లాటూవాలల్ాషేవ్లైబూవే ప్వున్నమతువమ న నిటాం వ ో త.దిరోళువ

ౖనైవకం ఈ ,లా ఛవాగ్తతగ(ాజ ంనువ .ఖర్నాస్తుఉలెతాగుల్లలొకోక ఎత్తరాం లనటుఎరఎ ముంప్లోలోక ఎలాణాఎ(,నిా మయాగ్లలవ రా వ న ఎలాసావావాగర్ళక్లంని చిన్తియిగ నిలత్యదాబ రాదావంో,చంవిరొగ నిల్టాటచో,చంరాఎవ్యహోతతఊ ఎనాన్లిటఎ ఊ ిణూరుఎ్లర ంటోత .లావోకుసూచా యాోవిరేచ ంనువికోలలాకరాణగ .లాచందిరావింవానిత్ర్యిఎరనోచందిరామోం నిల్ంవై ( నగిలిక సావాగవఅ ,నైలఅతంవ్యనతైచో,చంరిచఅ ఖ నదరేచంరాఎనిఖ నదరేచంగ్గలిత్నసా వ్పోలోక ఎలాణాఎ(ాగరతావరాణ్షకచవి ౖన్టాషిన్నమతుగుంజ జూంతిఎ్ల్లాోం నువ నిటాఎ్లన ోం నువ్తనేచే ష్వకాగి మ్రవఊాతయివనువ ,లాచరాఎవా త్యదాబూఖ నదంఇ సాం్కాకఐ తిఎ(ోలనువ .ర్గయావోట్కకొందఅ .ంలగ్చయావ నిల్పునెతుంతీ ,నిలత్తదఎ రాఎ్న్తుఎగొరుఎఊ

Language : Telugu

ాటువిలి ఎటేవైఎ( ) సాయి ంఇ (్వాబవ్ట్ంబూఎ పరాఎ నచింయిచఎ(
సాయి ంఇ ,103 102 -ా ఖరోఎ ,95-్ర్టాకఎ? )6-5(/52-
driving@he-india.com :్లుయిెఎ ఈ
www.he-india.com :్బెఎ
ోఎత్తరక ణయచఎ(ఎలఖ ాఎ్ననిఅ

8002్ంబర్టఎసెాణయచఎ(లొత

ప్రచురణ కర్తల నుంచి ముందుగా అనుమతి తీసుకోకుండా ఈ ప్రచురణలో ఏ భాగాన్ని తిరిగి ఏ విధంగానూ - ఎలక్ట్రానిక్, మెకానికల్, ఫోటో కాపీయింగ్, రికార్డింగ్ లేదా వేరే ఇంకేవిధమంగానూ ప్రచురించడం ప్రత్యేకంగా దాచడం, పంపిణీ చేయడం లేదా ప్రసారం చేయడం వంటివి చేయకూడదు. ఈ పుస్తకాన్ని అద్దెకు ఇవ్వకూడదు.

# సూచిక




**పరిచయం** 1

భారత రహదారుల పరిస్థితి 1

రహదారులని ఉపయోగించేవారు, చట్టం 1





**ట్రాఫిక్ నియంత్రణా సాధనాలు** 3

సాధారణమైనవి 3

ట్రాఫిక్ పోలీసు లేదా వార్డన్ 3

ట్రాఫిక్ దీపాలు 5

ట్రాఫిక్ లేదా రోడ్డు చిహ్నాలు 7

ఆజ్ఞాపూర్వక రహదారి చిహ్నాలు 7

హెచ్చరికా పూర్వక రహదారి చిహ్నాలు 10

సమాచారపూర్వక రహదారి చిహ్నాలు 15

ట్రాఫిక్ లేదా రోడ్డు పేవ్‌మెంట్ మార్కింగులు 17

మొబైల్ రోడ్డు ఫర్‌నిచర 19





**రహదారి నిబంధనలు మరియు రక్షణాత్మక డ్రైవింగు** 21

వరుస క్రమశిక్షణ 21

వేగం 23

ఆగే దూరం 25

అనుసరించాల్సిన దూరం 26

ఓవర్‌టేకింగు 28

కుడి, ఎడమలకు తిరగడం 30

రివర్స్ డ్రైవింగు 31

U- టర్న్ 32

దారి హక్కు, రోడ్డు జంక్షన్ వద్ద జాగ్రత్త 33

సిగ్నల్ దీపాలు లేని కూడళ్ళని సమీపిస్తున్నప్పుడు 34

సిగ్నల్ లైట్లు వున్న కూడళ్ళని చేరుతున్నప్పుడు 35

చుట్టు తిరుగుడు 35

పార్కింగు 36





**రోడ్డు ఉపయోగించే వారిలో వివిధ రకాలు** 39

పాదచారులు 39

సైకిలిస్టులు 40

అత్యవసర వాహనాలు 41

మెల్లగా కదిలే వాహనాలు 41

పొడవైన, భారీ వాహనాలు 41

స్కూలు బస్సులు 41

ఆటో రిక్షాలు 42

ద్విచక్ర వాహనాలు 42

జంతువులు 43

ఆర్‌టెక్యులేటెడ్ శిక్షణా వాహనాలు 43



భారతదేశంలో మారుముల ప్రాంతాలను కూడా కలుపుతూ అతి పొడవైన, విస్తృతమై రహదారి వ్యవస్థ వుంది.

ఈ రోజు భారతదేశంలో దాదాపు 6 కోట్ల వాహనాలు వున్నాయి క్రమంగా వాహనాల సంఖ్య పెరుగుతున్నట్టే ప్రమాదాలు, వాటిల్లో మరణిస్తున్న వారి సంఖ్యకూడా పెరుగుతూ వస్తోంది.

సరైన పద్ధతిలో శిక్షణ పొందిన డ్రైవర్‌లు అవసరం ఎంతైనా వుంది. సురక్షిత డ్రైవింగ్ అన్నది సరైన స్థితిలో శిక్షణ పొందడం వల్ల అలవడుతుంది. ఎలా నడవాలో తెలుసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ సంపాదించడం, వెహికల్ సర్టిఫికేటు పొందడం వంటివి మాత్రమే సరిపోవు. మీరు రహదారి రక్షణ నిబంధనలను గ్రహించడం, వాటిని గౌరవించి ఆచరించడం చేయాలి. ఈ నిబంధనలు మనకోసమే వున్నాయి. ఇవి రోడ్డులపై మన ప్రాణాలని కాపాడతాయి.

## » భారత రహదారుల పరిస్థితి



సర్వేలు, గణాంకాల ప్రకారం, గత 50 ఏళ్ళలో, భారతదేశంలో మోటారూ వాహనాల సంఖ్య 170 రెట్లు పెరిగింది. అదే సమయంలో రహదారుల మౌలిక సదుపాయాలు మాత్రం కేవలం 9 రెట్లు మాత్రమే విస్తరించాయి.

ప్రస్తుతం దేశంలో 5.5 కోట్ల వాహనాలు వున్నాయని ఒక అంచనా. గణనీయమైన స్థితిలో ప్రతి ఏటా కొత్తగా 25 లక్షల వాహనాల వంతున ఈ సంఖ్య పెరగుతోంది.

భారతదేశంలో రోజూ ప్రయాణించే వారికి రహదారులు, జాతీయ రహదారులు ఒక పీడకలగా మారిపోయాయి. రహదారి ప్రమాదాలు, రహదారులని ఉపయోగించేవారి మరణాలు నివారించేందుకుగాను, ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలిసి వుండాలి. సురక్షిత డ్రైవరుగా కొనసాగేందుకు తప్పనిసరిగా వుండాల్సిన ముఖ్య లక్షణాలు ఇతరుల కష్ట సుఖాలని గురించి ఆలోచించడం, ఓపిగ్గా నడపడం.

హైవే కోడ్స్ అనేవి కొన్ని సాధారణ నిబంధనలే. అయితే రహదారులని సురక్షితంగా మార్చేందుకు ప్రాణాలు కాపాడేందుకు వాటి ఆచరణ ఎంతో దోహదం చేస్తుంది.

రహదారులని ఉపయోగిస్తున్నప్పుడు అత్యంత ముఖ్యమైన అంశాలు :

- డ్రైవర్ బాధ్యతలు
- ట్రాఫిక్ చిహ్నాలు, నిబంధనలు తెలియడం, వాటిని అర్థం చేసుకునే సామర్ధ్యం.
- వాహనం గురించి తగినంత పరిజ్ఞానం, క్రమం తప్పకుండా వాహనం మెయింటైన్ చేయించడం.
- రహదారిపై వాహనాన్ని నడుపుతున్నప్పుడు క్రమ శిక్షణ పాటించడం.
- రహదారిని ఉపయోగిస్తున్న ఇతరులతో సరైన రీతిలో వ్యవహరించడం.
- క్లిష్టమైన, ప్రమాదకర పరిస్థితుల్లో సరిగ్గా స్పందించే సామర్ధ్యం, నిర్ణయాలు తీసుకునే సామర్ధ్యం
- ప్రథమ చికిత్స గురించి కనీస అవగాహన.

## » రహదారులని ఉపయోగించే వారు, చట్టం

భారీ వాహనం నడపడంలో గొప్ప బాధ్యతలు కూడా ఇమిడి వుంటాయి. ట్రాఫిక్‌ని యామాలు, నిబంధనల గురించిన అవగాహన, రహదారులని ఉపయోగిస్తున్న ఇతరుల సాధక బాధకాలు గ్రహించి అర్థం చేసుకోవడం వంటివి మీకు, ఇతరులకు రక్షణ కల్పించడంతో పాటు మన రహదారులని సురక్షితంగా మారుస్తాయి.

ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని ఆచరిస్తే ప్రమాదాలు తగ్గించడంలోనూ, ప్రాణాలను కాపాడడంలోనూ అవి దోహదం చేస్తాయి.

రహదారులని వినియోగించేవారిలో పాదాచారులు, పిల్లలు, వృద్ధులు, శారీరక వైకల్యం వున్నవారు, సైకిళ్ళు, సైకిల్ రిక్షాలు తొక్కేవారు, అలాగే గుర్రంబళ్ళు, తోలేవాళ్ళు కూడా వుంటారు.

# పరిచయం

ట్రాఫిక్ నిబంధనలనేవి చట్టపరంగా అవసరమైనవి. వాటిని పాటించక పోవడం అన్నది నేరం. అపరాధం అవుతుంది, అంతేకాక జరిమానాలకు, డ్రైవింగ్ చేయడానికి అనర్హులుగా ప్రకటించడం వంటివాటికి దారితీయవచ్చు. తీవ్రమైన కేసుల్లో జైలు శిక్షలకు కూడా దారితీయవచ్చు.

శిక్షణ పొందని డ్రైవరు నిర్లక్ష్యమేన డ్రైవింగ్ తీవ్రమైన పరిణామాలకు దారితీయడమే కాక, ఆస్థికి, ప్రాణలకు హాని కలిగించవచ్చు.

భారతదేశపు రహదారులపై ఏటా 1,00,000 మందికి పైగా చనిపోతున్నారు.

ఇంకో పది లక్షల మంది గాయపడడమో, వికలాంగులు కావడమో జరగుతోంది. వీరిలో చాలా మంది పాదాచారులూ, సైకిళ్ళు తొక్కేవారు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు.




భారత దేశంలో, డ్రైవింగ్‌కి మరింత శ్రద్ధ, నైపుణ్యం, జాగ్రత్త అవసరం.

రహదారి భద్రతకు సంబంధించిన విధ్యాభ్యాసం శిక్షణ లేకపోతే అది ప్రాణాంతకమైన విషాదాలకు లేదా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు రహదారి ప్రమాదాల్లో చాలా మటుకు మానవ సంబధమైన నష్టాలు. దనవ్యయాలు ఎదురవుతాయి. కుటుంబాన్ని పోషించే వ్యక్తులు పోవడం అన్నది ఆ కుటుంబాన్ని తీవ్ర సంక్షోభం లోకి నెట్టేస్తుంది. పేదరికానికి ఇది కూడా ఒక కారణం. అంతేకాక ఇది రుణాత్మక సామాజిక ఆర్థిక అప్రగతికి దారితీస్తుంది.

రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, అంగ వికలత్వం సంభవించడం అనేవి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనా ప్రకారం, 2002 నాటికి, అకాల మరణాలకి రోడ్డు ప్రమాదాలు అతి తీవ్రమైన మూడో కారణం స్థాయికి చేరుకున్నాయి.

ప్రస్తుతం రహదారుల పరిస్థితి గందరగోళంగా వుంది.
మనం వీటిని మెరుగుపరచాలి :

- ► డ్రైవింగ్ సామర్థ్యం శిక్షణ
- ► రహదారుల, ట్రాఫిక్ వసతులు
- ► రహదారులని వినియోగిస్తున్నవారు, చట్టాన్ని అమలు చేసే అధికారుల వైఖరులని మార్చేందుకు గాను విద్యా వ్యవస్థలో మార్పులు.

ఈ క్రింది కార్యక్రమాలు అమలు చేసినట్టయితే, మెరుగైన రహదారి వసతులు కల్పించడంలోను, రహదారి ప్రమాదాలని ఒక క్రమపద్ధతిలో తగ్గించేందుకు దోహదం చేస్తాయి :

- ► కార్యత్మకమైన రహదారి వసతుల ప్రణాళిక
- ► రహదారి భద్రతకు సంబంధించిన సరైన నిర్వాహక పద్ధతులు.




- ► రహదారులని ఉపయోగిస్తున్న వారందరికి శిక్షణ ఇచ్చేందుకు తగిన వసతులు.
- ► రహదారులని ఉపయోగిస్తున్న వారందరికి రహదారి భద్రత గురించి పూర్తి జ్ఞానం.
- ► తరచూ అవగాహనా కార్యక్రమాలు, వాటి వెంట ఎప్పటికప్పుడు పరమష్టం చేసిన మనశ్చరణ తరగతులు.
- ► రక్షణాత్మక డ్రైవింగ్ భద్రతా మెళకువులపై శిక్షణా కార్యక్రమాలు.




రహదారి భద్రత అనేది అందరికి చెందిన వ్యవహారం అదే సమయంలో ప్రతి ఒక్కరి బాధ్యత కూడా.

సరైన రక్షణాత్మక డ్రైవింగ్ . ఆత్మీయున్నతస్థాయే జాగరుకత, రహదారిని ఉపయోగించే ఇతరులను గురించిన ఆలోచనతో పాటు మంచితనం మర్యాద, ఇంగిత జ్ఞానం అన్ని కలిస్తే రహదారి భద్రత చేకూరుతుంది.



300175

రహదారులపై క్రమశిక్షణ పాటించేందుకు, ప్రమాదాలని అరికట్టేందుకు వీలుగా సమాచారాన్ని తెలియజెప్పేందుకు, హెచ్చరించేందుకు, ట్రాఫిక్ నియంత్రించేందుకు ప్రభుత్వం లేదా స్థానిక పాలనా యంత్రాంగాలు ట్రాఫిక్ నియంత్రణా సాధనాలని ఏర్పాటు చేస్తారు.

పాదచారులు, వాహనాలు నడిపే వారితో సహా రహదారులని వినియోగించే వారందరికీ ఈ విభాగంలో పొందుపర్చిన నిబంధనలు వర్తిస్తాయి.

## » సాధారణమైనవి

ఐదురకాల ట్రాఫిక్ నియంత్రణా సాధనాలు వున్నాయి.


వీటి స్థాయి క్రమం ఇలా వుంది :

- ▶ ట్రాఫిక్ సర్జెంట్ లేదా వార్డన్.
- ▶ ట్రాఫిక్ దీపాలు లేదా రోడ్ సిగ్నల్స్.
- ▶ ట్రాఫిక్ లేదా రోడ్డు చిహ్నాలు.
- ▶ ట్రాఫిక్, రోడ్డు లేదా పేవ్‌మెంట్ మార్కింగులు.
- ▶ మొబైల్ రోడ్డు పర్నీచరు లేదా ఇతర సాధనాలు.

## » ట్రాఫిక్ పోలీసు లేదా వార్డెన్

ఒక అధీకృత సంస్థచే నియమితులైన ట్రాఫిక్ పోలీసు, వార్డెన్, ఎన్.సి.సి. విద్యార్థి, హోంగార్డులు లేదా ఇతర ఏ వ్యక్తైనా చేతి సంజ్ఞలద్వారా /స్వయంగా పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్‌ని నియంత్రిస్తారు. వారి సూచనలే అంతిమం, పైన పేర్కొన్న ఏ ట్రాఫిక్‌సాధనాలని కాదని కూడా మీరు నియంత్రించొచ్చు. ఉదాహరణకి, ట్రాఫిక్ సిగ్నల్ దీపం ఆకుపచ్చగా వెలుగుతున్నప్పటికి ట్రాఫిక్ వార్డెన్ ఆగమని చెబితే సంజ్ఞ చేసినప్పుడు మీరు తప్పనిసరిగా ఆగాల్సిందే.

300191



### చేతి సంజ్ఞలు ఈ విధంగా వుంటాయి.

- ▶ వెనుక పక్క నుంచి వస్తున్న వాహనాన్ని నిలిపేందుకు



300554

- ▶ ముందు పక్కనుంచి వస్తున్న వాహనం నిలిపేందుకు



300555

- ▶ హెచ్చరిక - అన్ని ట్రాఫిక్‌లనూ ఆపివేసేందుకు



300556

- ▶ ఒకేసారి ముందు నుంచి వెనుక నుంచి వస్తున్న వాహానాన్ని నిలిపేందుకు



300557

- ▶ కుడి నుంచి ఎడమ నుంచి వస్తున్న వాహానాలని నేరుగా వెళ్ళేలా అనుమతించేందుకు



300558

- కుడి నుంచి ఎడమ నుంచి వస్తున్న వాహనాలు కుడివైపునకు తిరిగేలా అనుమతించేందుకు



300559

- ఎడమ పక్కనుంచి వస్తున్న వాహనాలను మాత్రమే నేరుగా ముందుకు వెళ్ళేలా అనుమతించేందుకు



300560

- ఎడమ పక్కనుంచి వస్తున్నవాహనాలను మాత్రమే కుడి వైపునకు తిరిగేలా అనుమతించేందుకు



300561

- కుడి పక్కనుంచి వస్తున్న వాహనాలను మాత్రమే నేరుగా ముందుకు వెళ్ళేలా అనుమతించేందుకు



300562

- కుడి పక్క నుంచి వస్తున్న వాహనాలను మాత్రమే కుడి వైపునకు తిరిగేలా అనుమతించేందుకు



300563

## ఫ్రీ లెఫ్ట్

సాధారణంగా చిన్న, మధ్య తరహా జంక్షన్‌లలో స్వేచ్ఛగా ఎడమ పక్కకు తిరిగేందుకు వుండదు.

పెద్ద జంక్షన్ వద్ద లేదా ఇంటర్‌సెక్షన్ వద్దా ఎడమ పక్కకు తిరగాల్సి వచ్చినప్పుడు, ట్రాఫిక్ సిగ్నల్ ఎక్కడుందో గమనించండి.



300754

ఇంటర్‌సెక్షన్ వద్ద రహదారికి ఎడమ వైపున ట్రాఫిక్ సిగ్నల్స్ వున్నట్లయితే అక్కడ స్వేచ్ఛగా ఎడమ వైపు తిరిగే వీలు లేదని గుర్తించాలి. మీరు ఎడమ వైపునకు తిరిగేందుకు అనుమతిస్తూ సిగ్నల్ వచ్చేదాకా వేచివుండాలి.

ట్రాఫిక్ దీపాలతో పాటుగా, ఎడమ పక్కకు స్వేచ్ఛగా తిరగవచ్చా లేదా అన్న విషయం తెలియబరిచే ట్రాఫిక్ సూచనల బోర్డులు కూడా వుంటాయి.

స్వేచ్ఛగా ఎడమ పక్కకు తిరిగే అవకాశం లేనట్టయితే ఆకుపచ్చ దీపం వెలిగి సిగ్నల్ వచ్చేదాకా ఆగండి.



300565

## » ట్రాఫిక్ దీపాలు


సాధారణంగా రహదారి జంక్షన్‌లలో వాహనాల రాకపోకలని క్రమ పద్ధతిలో నియంత్రించడం కోసం ట్రాఫిక్ దీపాలను ఏర్పాటు చేస్తారు.ఈ ట్రాఫిక్ దీపాలని అనుసరించి వాటి సూచనలకు అనుగుణంగానే మొత్తం ట్రాఫిక్ కదలాలి. మీ ఎదురుగా వున్న ట్రాఫిక్ దీపాల సంకేతాలని పూర్తి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.

ఈ ట్రాఫిక్ దీపాల సిగ్నల్స్ జంక్షన్ మధ్యలో ఏర్పాటు చేస్తారు. ఆ రోడ్డుపై డివైడర్ లేనట్టయితే మాత్రం వీటిని రోడ్డుకు ఎడమ వైపున ఏర్పాటు చేస్తారు.




మామూలుగా రెండు రంకాల లైట్‌లు వుంటాయి. ట్రాఫిక్ దగ్గర ఒకటి. ఒక వేళ రద్దీ వల్ల అది కనిపించదనుకుంటే రోడ్డు ఈపక్క నుంచి ఆ పక్క ఒకటి ఏర్పాటు చేస్తారు.

ట్రాఫిక్ దీపాలలో మూడు రంగలు వుంటాయి. ఈ సిగ్నల్ ఈ క్రింది ఆదేశాలని ఇస్తాయి:




### ఎరుపు దీపం

300202



ఎరుపు రంగు దీపం వెలిగితేమిమ్మల్ని ఆగమని ఆదేశం వచ్చిందని అర్థం. అయితే, ఒక వేళ మీరు ఎడమ పక్కకి తిరగాలనుకుంటే మాత్రం అక్కడ స్వేచ్ఛగా ఎడమ పక్కకు తిరిగేందుకు అనుమతి వుందా లేదా అన్నది నిర్ధారించుకోండి.

### పసుపు దీపం

300204



పసుపు రంగు దీపం వెలిగితే హెచ్చరికగా వుండమని అర్థం. ఒకవేళ ఆ పసుపు దీపం ఎరుపు రంగు తరువాత వెలిగితే, వాహనాలు నడిపేవారు ఇక బయలుదేరడానికి సిద్ధంగా వుండమని, ఆకుపచ్చ తరువాత వెలిగితే ఇక జాగ్రత్తపడి వాహన వేగాన్ని తగ్గించేసి ఆగిపోవడానికి సిద్ధం కమ్మని అర్థం.

### ఆకుపచ్చ దీపం

300206



ఆకుపచ్చ దీపం వెలిగిందంటే ఇక మీరు ముందుకు కదిలేందుకు అనుమతి వచ్చిందని, సురక్షితమేనని అర్థం.

అయితే అవసరమైన పక్షంలో ప్రతి ఒక్కరూ ఆగిపోవడానికి సిద్ధంగా ఎల్లప్పుడూ హెచ్చరికగా వుండాలి.

### ఎర్రబాణం గుర్తు దీపం

300493



ఎర్రబాణం బాణం గుర్తు దీపంవెలిగితే అది చూపిస్తున్న వైపు  వెళ్ళాల్సిన వాహనాలన్ని ఆగమని ఆదేశం వచ్చిందని అర్థం.

### ఆకుపచ్చ బాణం గుర్తు

300505



ఆకుపచ్చ బాణం వెలిగినప్పుడు ఆ దిశలో ముందుకు సాగాలి. ఆకుపచ్చటి బాణం గుర్తు దీపం వెలిగితే అది చూపిస్తున్న వైపు  వెళ్ళాల్సిన వాహనాలన్ని కదిలి ఆ పక్కకు వెళ్ళేందుకు అనుమతి లభించిందని అర్థం.

## వెలిగి ఆరుతున్న ఎర్ర దీపం

ఎర్ర దీపం వెలిగి ఆరుతున్నదంటే వాహనాల వేగం మందగించాలని అర్థం. సాధారణంగా ఈ తరహా వాటిని ప్రధాన రహదారికి కలవబోతున్నప్పుడు, కాపలా లేని రైల్వే గేట్‌ల వద్ద, హైవే క్రాసింగ్ వద్ద లేదా చాలా రద్దీగా వుండే రోడ్డులోకి మీరు చేరే / కలవబోయే/దాటే ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తారు.




ఇలాంటి చోట్ల మీరు ఎల్లప్పుడూ

- ఆగాలి
- పరిశీలనగా చూడాలి
- సురక్షితమనిపించినప్పుడు మాత్రమే కదలాలి.

## ఆరి వెలుగున్న పసుపు దీపం

ఆరి వెలుగుతున్న పసుపు దీపం జాగ్రత్త వహించాలన్న హెచ్చరికకు సంకేతం. ప్రధాన రహదారికి ఒక పల్లంలో వుండే రహదారి కలుస్తుందనో, డివైడర్‌లో ఒక చోట కటిం వుందనో, ట్రాఫిక్ వచ్చి చేరుతుందనో ఇది మిమ్మల్ని హెచ్చరిస్తోంది.




ఇలాంటి చోట్ల మీరు ఎల్లప్పుడూ

- వేగం తగ్గించండి.
- సురక్షితమనిపించనప్పుడు జాగ్రత్తగా ముందుకు కదలండి.

## పాదాచారులకు దీప సంజ్ఞ

పాదాచారులకు ప్రత్యేకమైన సంకేతాలు వున్నాయి. రహదారిని దాటేందుకు వేచి చూస్తున్న వారికి ఎదురుగా మనిషి బొమ్మను వున్న లేదా లేని దీపాలు వుంటాయి.

వారు ఆకుపచ్చ దీపం వెలిగే దాకా వేచి చూసి అది వెలిగిన తరువాత జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డును దాటాలి.




**ఎరుపంటే ఆగమని అర్థం.**

300212



**ఆరి వెలుగుతోందంటే, ఎరుపు రంగు వెలగబోతోందని హెచ్చరిక.**

300216



**ఆకుపచ్చంటే ఇక రోడ్డు దాటడానికి ముందుకు కదలవచ్చని అనుమతి**

300214

